ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




## జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాకు

# పతకాల పంట

### – రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులు



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ లో భాగంగా గోల్డ్ మెడల్స్ 7, సిల్వర్ మెడల్ 8, కాంస్య పతకాలు 7.
బాల్ బ్యాట్మెంట్ లో రాష్ట్రం లో ప్రథమ స్థానంతో పాటు లక్షరూపాయలు నగదుబాలురు అండర్ 20 రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం 75 వేల రూపాయల నగదుసెపక్ థాక్రా మహిళల విభాగం లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి, 75 వేల రూపాయల నగదుహాకీ అండర్ 19 లో బాలికల విభాగం లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి తో పాటు 50 వేల రూపాయల నగదు
నెట్ బాల్ అండర్ 19 లో బాలుర విభాగం లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి 50 వేల రూపాయల నగదు బహుమతి పొందిన జిల్లా క్రీడాకారులు

## చిన్న మల్లారెడ్డి గ్రామంలో చురుకైన

# గ్రామసభ

### – అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు



కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి
చిన్న మల్లారెడ్డి గ్రామ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ భీమయల లక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన గ్రామసభ సమావేశం గ్రామాభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచింది. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, రైతులు హాజరైన ఈ సమావేశంలో గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఉపాధి హామీ పనులకు ప్రాధాన్యత

వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజల అభిప్రాయాలతో గుర్తించారు. గ్రామంలో రహదారుల

## గ్రామాభివృద్ధికి బాటలు వేస్తూ డ్రైనేజీ

# శుభ్రత కార్యక్రమం

### సర్పంచ్ ఉమర్ ఆధ్వర్యంలో విశాల స్థాయిలో పనులు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం మరియు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా గ్రామ ధర్మారావు పేట సర్పంచ్ ఉమర్ ఆధ్వర్యంలో డ్రైనేజీ కాల్వల శుభ్రత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు, కాలనీలు మరియు చెరువుల వైపు వెళ్లే కాల్వలను యంత్రాల సహాయంతో మరియు



# జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లాకు పతకాల పంట

జిల్లా స్థాయి పోటీలకు, నిర్వహణకు భోజన వసతులకు సంబంధించి ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డిఎంఎఫ్టి ఫండ్ కింద 2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.

జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ పథకాలు సాధించిన క్రీడాకారులు ఆర్థిక సహాయంగా ముగ్గురు పరుశురాం, ఆనంద్, ఈశ్వర్ లకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల చొప్పున 75 వేల రూపాయలు గత డిసెంబర్ లో ఇవ్వడం జరిగింది,

ఈ సందర్భంగా జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా చొరవచూపి జిల్లాకు పతకాల సాధించే విధంగా కృషి చేశారు.

జిల్లాకు ఇన్ని పథకాలు సాధించిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

ఇదే విధంగా ప్రతీ సారి పథకాలు సాధిస్తూ క్రీడా హబ్ గా మార్చడానికి అన్ని క్రీడాసంఘాలు కృషి చేయాలని కోరారు.

లాంగ్ జంప్ జావలింగ్ త్రో బంగారు పతకం పరుశురాం , 800 మీటర్స్ ఈశ్వర్ సిల్వర్, లాంగ్ జంప్ శ్రీనిధి వెండి పథకం, జావలింగ్ త్రో ఈశ్వర్ ప్రసాద్, కాంస్య పతకం, అమృత, కాంస్య పతకం, బాక్సింగ్ స్వేటిజ 48 కేజీల విభాగం లో బంగారు పతకం, రోయింగ్ అండర్ 14 బాలికలు డబుల్స్ లో బంగారు, సింగ్ లో వెండి పథకం విద్యా సాయి సాధించారు.

యోగా లో సహస్ర, సింధు జా, సునీత బంగారు పతకాలు, సిల్వర్ కవిత, శిరీష, కుస్తీ పోటీలలో ప్రభాస్, భాస్కర్ సిల్వర్, జ్యోతి, అనిల్, ప్రవీణ్ కాంస్య పతకాలు, కరాటే లో వంశీ సిల్వర్ , రోహిత్ కాంస్య పతకం, క్యారమ్ డబుల్స్ లో ప్రణయ్, రాజు కాంస్య పతకం లు సాధించి జిల్లాకు రోల్డ్ మోడల్ గా నిలిచారని కలెక్టర్ అభినందించారు.

పైన తెలిపిన వ్యక్తిగత క్రీడలలో బంగారు పథకానికి 20 వేల రూపాయలు వెండి పథకానికి 15 వేల రూపాయలు

కాంస్య పతకం నకు 10 వేల రూపాయలు మొత్తంగా 6 లక్షల 89 వేల రూపాయలు, ట్రోఫీ తో పాటు నగదుగా పొందడం జరిగింది .

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, డి వై ఎస్ ఓ రంగ వెంకటేశ్వర గౌడ్, డిఐఈఓ సలాం, అన్ని క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి బాటలు వేస్తూ డ్రైనేజీ శుభ్రత కార్యక్రమం

కార్మికులతో పూర్తిగా శుభ్రపరిచారు.

గత కొంతకాలంగా వర్షాల కారణంగా మరియు చెత్త పేరుకుపోవడంతో డ్రైనేజీలు మూసుకుపోయి నీరు నిల్వ ఉండే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల దోమలు విస్తరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామ ప్రజలు తెలియజేయగా, సర్పంచ్ ఉమర్ వెంటనే స్పందించి ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ, "గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. గ్రామ ప్రజల సహకారంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుంది. ఇళ్ల ముందు చెత్త వేయకుండా, ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్వల్లో పడవేయకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు.

ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి వార్డులోనూ శుభ్రత కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. వార్డు మెంబర్లు తమ తమ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దిశగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ పాలకవర్గం స్పష్టం చేసింది.


# మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కు ఘన సన్మానం

**– నూతనంగా గెలిచిన కౌన్సిలర్లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు ముజీబుద్దీన్.**

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి)**

గురువారం రోజున మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముజీబుద్దీన్ ని మర్యాదపూర్వకంగా పార్టీ ఆఫీసులో నూతనంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన కాసర్ల గోదావరి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు , వైస్ చైర్ పర్సన్ గా ఎంపిక చేసినందుకు సహకరించినటువంటి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు...

ఈ సందర్భంలో బీఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపల్ లో నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్లను మరియు ప్రత్యేకంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా గెలిచినటువంటి కాసర్ల గోదావరి స్వామి ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రజలకు ఎంతో సేవ చేయాలని అలాంటి భాగ్యం మీకు దక్కిందని మీరు ఎన్నడూ ప్రజలను మరువకూడదని అదే విధంగా పార్టీ ఎప్పుడూ మీకు వెన్నుదన్ను ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముజీబుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి నాయకులు కుంభాల రవి యాదవ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చిన్న మల్లారెడ్డి గ్రామంలో చురుకైన

# గ్రామసభ

మరమ్మతులు, చెరువుల పునరుద్ధరణ, కాలువల శుభ్రత, చెట్ల నాటకం, కాలనీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులను ప్రాధాన్య క్రమంలో అమలు చేయాలని నిర్ణయించారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామంలోని కార్మికులకు ఎక్కువ రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యమని సర్పంచ్ పేర్కొన్నారు.

తాగునీటి సమస్య నివారణకు చర్యలు

గ్రామంలో ఎండాకాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులతో ఇప్పటికే చర్చలు జరిపి, అవసరమైన కాలనీల్లో పైపుల విస్తరణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందేలా కృషి చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

సమావేశానికి హాజరైన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పేద విద్యార్థులు, రైతులు, మహిళా సంఘాలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి వర్గాలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ వైద్య సేవలు, పింఛన్లు, విద్యా సహాయం, రైతు సంక్షేమ పథకాలు, గృహ నిర్మాణ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. లబ్ధి పొందే విధానం, అవసరమైన పత్రాలు, దరఖాస్తు ప్రక్రియలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

ప్రజల ఏకగ్రీవ ఆమోదం

గ్రామసభలో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, ప్రజల భాగస్వామ్యంతో కొనసాగాలని నిర్ణయించారు. గ్రామ సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామసభ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం గ్రామ పాలనలో మంచి మార్పుకు నాంది పలికిందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. చిన్న మల్లారెడ్డి గ్రామం సమగ్ర అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

# మద్యం మత్తులో ఒకరిపై దాడి,వ్యక్తిపై కేసు నమోదు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి26( ప్రజాజ్యోతి):**

మద్యం మత్తులో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటన మండలంలోని ఎర్రకుంట తండాలో గురువారం చోటుచేసుకుందని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట మండలంలో ఎర్రకుంట తాండ గ్రామానికి చెందిన ఉన్న మాలావత్ పీర్య అనే వ్యక్తి మద్యం మత్తులో అదే గ్రామానికి చెందిన రామావత్ భూలిపై అసభ్య పదజాలంతో దూషించి తోసివేయగా భూలి చేయి విరిగి తీవ్ర గాయాలపాలైనట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన భూలిని చికిత్స నిమిత్తం మెదక్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్ లో భాగంగా ఎస్సై భార్గవ్ గౌడ్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి కొడుకు తార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు





**బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)**

బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు భక్తుల కోలాహలంతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త దేవనాధ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యం వహించారు. కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి సతీమణి పుష్పతో కలిసి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి ముందుగా నిర్వహించిన హోమ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస రెడ్డి సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాడవీధుల్లో హనుమద్వాహనంపై స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య సాగిన ఈ ఉత్సవం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ సందర్భంగా పోచారం కుటుంబ సభ్యులు పోచారం శంభు రెడ్డి, ప్రేమ దంపతులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, సోని రెడ్డి దంపతులు, పోచారం సురేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు హాజరయ్యారు.

# ఎస్ఆర్ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన జిల్లా కలెక్టర్

## సీఎం కప్ విజేతలకు అభినందనలు

## కామారెడ్డి కలెక్టరేట్‌లో అభినందన కార్యక్రమం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26**

కామారెడ్డి కలెక్టరేట్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్న ఎస్ ఆర్ ఫౌండేషన్ సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గురువారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలైన బిబిపేట మండల కరాటే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో మెరిసిన కరాటే విద్యార్థులుడాకూరి రోహిత్, మైనస్ 63 కేజీల విభాగంలో బ్రౌన్స్ పతకం, చిట్టబోయిన వంశీ , సిల్వర్ పతకం సాధించిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లాభాపేక్ష లేకుండా విద్యార్థుల అభివృద్ధికి, క్రీడలకు, సామాజిక సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఎస్ ఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామానికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలనీ,పేదలకు మరింతగా సేవలు అందిస్తూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఫౌండేషన్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విట్టర్, జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బిబిపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పురా రవీందర్ రెడ్డి, మాందాపూర్ సర్పంచ్ హరీష్, కుమ్మరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సారాయి విక్రేత అరెస్ట్, నిందితుడిని రిమాండ్ తరలింపు

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి)**

గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధారి మండలం రామలక్ష్మణ పల్లి గ్రామంలో అక్రమంగా సారాయి తయారు చేసి విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంపై గాంధారి ఎస్హెచ్ఓ బి ఆంజనేయులు, వారి సిబ్బంది ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన మెరుపు దాడి నిర్వహించారు.

ఈ దాడిలో గ్రామానికి చెందిన లాకావత్ రాము అనే వ్యక్తి తన నివాసంలో చట్టవిరుద్ధంగా సారాయిని నిల్వ ఉంచినట్లు గుర్తించారు. సోదాలు నిర్వహించగా, ఎవరికీ అనుమానం రాకుండా ఇంట్లోని ఎయిర్ కూలర్‌లో దాచిపెట్టిన సుమారు 4 లీటర్ల నాటు సారాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు.

అరెస్టు చేసిన నిందితుడు లాకావత్ రామును గురువారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగింది.

ఈ సందర్భంగా గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు మాట్లాడుతూ, అక్రమంగా సారాయి తయారు చేయడం, నిల్వ ఉంచడం లేదా విక్రయించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాటు సారాయి ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని తెలిపారు.

అలాగే, ప్రజలు తమ పరిసరాల్లో ఎక్కడైనా అక్రమ సారాయి తయారీ లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సహకరించాలని గాంధారి ఎస్సై బి. ఆంజనేయులు కోరారు.




# నాగిరెడ్డిపేట్ ఆర్ఐగా మహేందర్ కుమార్ నియామకం

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ ఆర్ఐగా మహేందర్ కుమార్ నియమితులైనట్లు నాగిరెడ్డిపేట్ ఇంచార్జీ తహశీల్దార్ రాజేశ్వర్ తెలిపారు.గతంలో ఇక్కడ ఆర్ఐగా విధులు నిర్వహించిన మహమ్మద్ ను డిప్యుటేషన్ పై ఉన్నతాధికారులు ఎల్లారెడ్డికి బదిలీ చేసారు.కాగా ఆయన స్థానంలో ఎల్లారెడ్డి తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ కుమార్ కు నాగిరెడ్డిపేట్ ఆర్ఐగా నియమించినట్లు ఆయన తెలిపారు.అలాగే తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సాయిలు డోంగ్లి మండలానికి బదిలీ అయ్యారని,ఆయన స్థానంలో ఇంకా ఎవరు భర్తీ కాలేదని ఇంచార్జి తహసిల్దార్ రాజేశ్వర్ తెలిపారు.

## తలమడ్లలో వృద్ధుడి ఆత్మహత్య కేసు నమోదు



**రాజంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల గ్రామానికి చెందిన చెప్యాల సిద్దరాములు (75) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్థుల వివరాల ప్రకారం, మృతుడు మద్యపానానికి అలవాటుపడి తరచుగా కుటుంబ సభ్యులతో వాగ్వాదాలకు దిగేవాడని తెలిసింది. కుటుంబంలో జరిగిన తాజా వివాదం అనంతరం క్షణికావేశంలో ఈ దురదృష్టకర చర్యకు పాల్పడినట్లు ప్రాథమిక సమాచారం సూచిస్తోంది. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# పీహెచ్‌సీలో అమ్మ ఒడి కార్యక్రమం



**రాజంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 'అమ్మ ఒడి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యురాలు డాక్టర్ విజయ మహాలక్ష్మి నేతృత్వం వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి గర్భిణి స్త్రీలను ఆశా కార్యకర్తలు ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గర్భిణీలకు రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, రక్తపోటు తదితర వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు. అనంతరం డాక్టర్ విజయ మహాలక్ష్మి గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ, గర్భధారణ సమయంలో పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరమని వివరించారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా రక్త పరీక్షలు, ముఖ్యంగా హెచ్‌పీఎల్‌సీ పరీక్ష చేయించుకోవాలని, తద్వారా తల్లి--బిడ్డల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి మంజూర్, సిబ్బంది నర్స్ ఇందిరా, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు సంతోష్, ఏఎన్ఎం సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు

**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని కన్నాపూర్ గ్రామంలో సర్పంచ్ గొల్ల మహేష్ ఆధ్వర్యం లో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది.దీనిలో భాగంగా ఉపసర్పంచ్ యశ్వంత్, వార్డు సభ్యులు ప్రశాంత్ , నవీన్ గ్రామ కార్యదర్శి లావణ్య, జిపివో స్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భిక్షపతి, గ్రామ ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# మహిళల హక్కులపై అవగాహన సదస్సు






**రాజంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో గురువారం మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళల హక్కులు, భద్రతపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించబడింది. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి టీ. నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన న్యాయం పొందే హక్కును కల్పించిందని పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాలు కూడా న్యాయం పొందేలా జిల్లా న్యాయ సేవా సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన వర్గాలకు పూర్తిగా ఉచితంగా న్యాయ సలహాలు, న్యాయవాది నియామకం, న్యాయస్థాన ఖర్చుల భారం భరించడం వంటి సేవలు అందిస్తున్నామని వివరించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, గృహ హింస, పోషణ భత్యం, వారసత్వ హక్కులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు వంటి అంశాల్లో చట్టపరమైన రక్షణ ఉందని తెలిపారు. చిన్నచిన్న వివాదాలను న్యాయస్థానాల వరకు తీసుకెళ్లకుండా ప్రజా న్యాయ వేదికల ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఎలాంటి రుసుములు లేకుండా నేరుగా జిల్లా న్యాయ సేవా సంస్థను సంప్రదించవచ్చని మహిళలకు పిలుపునిచ్చారు. మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ, మహిళా సంఘాలు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, న్యాయ అవగాహనతో మహిళలు మరింత సాధికారత సాధిస్తారని అన్నారు. మండల కార్యక్రమాల నిర్వహణ అధికారి రాజారెడ్డి మహిళా సంఘాల ద్వారా ఈ సమాచారాన్ని ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు. మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సుతారి లక్ష్మి మాట్లాడుతూ, మహిళలకు ఉచిత న్యాయ సహాయం అందించడం ఎంతో ప్రయోజనకరమని, ప్రతి గ్రామ సంఘ సభ్యురాలికి ఈ సేవలపై అవగాహన కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంవి విట్టం చిన్న సిద్ధరాములు, మండలంలోని గ్రామ సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సమైక్య కార్యవర్గ సభ్యులు, సంఘ సమన్వయకర్తలు మరియు మహిళా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశం ముగింపులో మహిళలు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అన్యాయం ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపసర్పంచ్‌పై వివక్ష ఆరోపణలు

## – కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

**గాంధారి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గండిపేట్ గ్రామంలో ఉపసర్పంచ్‌పై సామాజిక వివక్ష ప్రదర్శించారనే ఆరోపణలపై ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు కలిసి వినతి పత్రం అందజేశారు .వివరాల్లోకి వెళితే... గండివేట్ గ్రామానికి చెందిన సర్పంచ్ మున్నూరు కాపు వర్గానికి చెందినవారు కాగా, దళిత సామజిక వర్గానికి చెందిన ఉపసర్పంచ్ తన పక్కన కూర్చోవద్దని, వేరే గదిలో సీటు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు సామాజిక వివక్షకు దారితీసే విధంగా ఉన్నాయని ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం తదితర సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విషయం పై సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలో జిల్లా పంచాయతీ అధికారిని (డిపిఓ) సంప్రదించి, ఉపసర్పంచ్‌కు తగిన గౌరవం కల్పిస్తూ సర్పంచ్ పక్కనే కూర్చునేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, రాష్ట్ర కార్యదర్శి మాజీ బట్ట వెంకట రాములు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు గంగారాం, బలరాం, బంగారు సాయిలు, లెగ్గిన రాజు, ఉపసర్పంచ్ కాశీరాం, బాబు బారు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల కఠిన చర్యలు

### – ఒకరికి 7 రోజుల జైలు శిక్ష, 12 మందికి జరిమానా

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి)

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు ప్రజల ప్రాణ భద్రతను పరిరక్షించడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందిని గుర్తించి, వారి పై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచడం జరిగింది.

డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, కోర్టు 12 మందికి జరిమానా విధించడంతో పాటు, ఒక నిందితుడికి 7 రోజుల సాదారణ జైలు శిక్ష విధించింది.

మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాకుండా, అత్యంత ప్రమాదకరమైన చర్య. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాల్లో వాహనం నడిపే వ్యక్తి ప్రాణంతో పాటు, ఇతర నిరపరాధుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రతి వ్యక్తి తన కుటుంబం, పిల్లలు మరియు తనపై ఆధారపడిన వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో ప్రజలు కేసులు, కోర్టు చర్యలు మరియు జరిమానాల గురించి మాత్రమే ఆలోచించకుండా, స్వచ్ఛందంగా తమ ప్రాణ భద్రత, కుటుంబ భద్రత మరియు సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



## అంగన్వాడీ కేంద్రాల తనిఖీ



**రాజంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని పొందుర్తి గ్రామంలో గురువారం మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరుగుల బాబు, కార్యదర్శి రాజు, అదనపు కార్యక్రమాల అధికారి శృతి పాల్గొన్నారు.

## నూతన మొబైల్ సర్వీస్ సెంటర్ ప్రారంభం



**రాజంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో నూతన మొబైల్ సర్వీస్ సెంటర్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. స్థానిక మొబైల్ షాప్ యజమాని షాదుల్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సర్వీస్ సెంటర్‌ను గ్రామ ఉప సర్పంచ్ మీర్ ఇమ్రాన్ అలీ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజంపేట మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానికంగా నూతన సేవా కేంద్రం ప్రారంభం కావడం ప్రజలకు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. గ్రామ అధ్యక్షులు బెస్త చంద్రం, బీసీ సెల్ అధ్యక్షులు తొడగల సిద్ధరాములు తదితరులు కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## డోంగ్లి గ్రామంలో గంజాయి స్వాధీనం

### – వ్యక్తి అరెస్ట్



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26**

బిచ్కుంద పరిధిలోని డోంగ్లి గ్రామంలో ఎండు గంజాయి విక్రయిస్తున్నాడని వచ్చిన నమ్మదగిన సమాచారంపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం, డోంగ్లి గ్రామానికి చెందిన శ్రీ అంబాలాల్ అర్జున్ (తండ్రి శ్యాంరావు, వయస్సు 76 సంవత్సరాలు) తన నివాసంలో ఎండు గంజాయి నిల్వ ఉంచి విక్రయిస్తున్నాడని సమాచారం అందడంతో సోదాలు నిర్వహించారు. సోదాల్లో భాగంగా అతని ఇల్లు తనిఖీ చేయగా సుమారు 150 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన గంజాయిని అధికారికంగా సీజ్ చేసి, నిందితుడు అంబాలాల్ అర్జున్‌ను అరెస్ట్ చేసి సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.ఈ దాడిలో సీఐ సత్యనారాయణతో పాటు ఎస్సై నాగేష్, కానిస్టేబుళ్లు పరుశు రాం, నవీన్ రెడ్డి మరియు శ్రీకాంత్ పాల్గొన్నారు.ఎక్సైజ్ అధికారులు చట్ట విరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయం జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మద్నూర్--జుక్కల్ పరిధిలో 50కి పైగా ట్రాన్స్ఫార్మర్ల ధ్వంసం





## -అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు
## - 6 మంది అరెస్ట్, బంగారం -నగదు స్వాధీనం

**జుక్కల్ ఆర్సి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26**

చేసినట్టు ఫిబ్రవరి 8, 2026న పెదెక్లరా గ్రామ సమీపంలోని ట్రాన్స్ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని కాపర్ కాయిల్‌ను గుర్తుతెలియని దొంగలు అపహరించిన ఘటనపై మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 23/2026గా సెక్షన్ 303(2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై మన్నే సంతోష్ (36), తండ్రి నరసింహులు, జిపిఓ పెదెక్లరా ఫిర్యాదు చేశారు.జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డీఎస్పీ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాల సహాయంతో దర్యాప్తు చేపట్టారు.అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్‌దర్యాప్తులో భాగంగా జుక్కల్‌కు చెందినకాంబ్లె సుభాష్ (42),పింజారి కరీం (20),మరియు మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన3) అర్జున్ సకారం తాంబే (35), ఔరంగాబాద్,4) సురేఖ అర్జున్ తాంబే (32), ఔరంగాబాద్,5) భీమ్ రావు,6) సునీల్ శ్యామ్ రావు వాగ్మారే (33), నగరాళ్ తాలూకా, దెగ్లూరుమొత్తం ఆరుగురిని అరెస్ట్ చేశారు.నేర విధానంవీరు మద్నూర్, జుక్కల్, పెద్దకొడప్గల్, పిట్లం, బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ శివార్లలో సుమారు 50కి పైగా ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్ దొంగలించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

సుభాష్, కరీం లు పగటి వేళల్లో రెక్కీ నిర్వహించి కాపర్ కాయిల్ ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వివరాలు మహారాష్ట్రకు చెందిన ముఠాకు చేరవేసేవారు. అనంతరం ఔరంగాబాద్ నుంచి నిందితులు పనిముట్లు, మారణాయుధాలతో వచ్చి రాత్రివేళల్లో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్ అపహరించేవారు. ఈ దొంగతనాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.పాత నేరస్తుల సంబంధాలువీరిలో కొందరు గతంలో నిజామాబాద్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తూ పరస్పరం పరిచయమయ్యారు. అనంతరం కలిసి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది.స్వాధీనం చేసిన వస్తువులునిందితుల వద్ద నుంచి తులం బంగారంరూ.30,000 నగదురెండు కత్తులుఒక కాపర్ కాయిల్ బెండ్ రెండు కార్లుఒక తుఫాన్ వాహనంమూడు బైకులు స్వాధీనం చేసుకున్నారు.ప్రజలు ఇలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే 'డయల్ 100'కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఈ కేసుకు సంబంధించి మద్నూర్ మరియు పెద్దకొడప్గల్ పోలీస్ స్టేషన్‌లలో దర్యాప్తు కొనసాగుతోంది

# విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి26( ప్రజాజ్యోతి):**



మండల సమాఖ్య సిబ్బందిలు విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.గురువారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో మహిళ సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని, కానీ రికవరీలో నాగిరెడ్డిపేట మండలం చివరి స్థానంలో ఉందని ఆయన తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో స్త్రీనిధి లక్ష్యం 70 కోట్ల 47 లక్షల రూపాయలు ఉండగా లక్ష్యాన్ని మించి 73 కోట్ల 39 లక్షల రూపాయల రుణాలు అందించామని,ఆ రుణాలను 73 శాతం రికవరీ చేశామని,27 శాతం పెండింగ్ ఉందని ఆయన పేర్కొన్నారు.నాగిరెడ్డిపేట మండలంలో స్త్రీనిధి ద్వారా ఒక కోటి 28 లక్షల రుణాలు అందించామని,ఇందులో 65 లక్షల 30 వేల రూపాయలు రికవరీ జరిగిందని మిగతా రికవరీని మార్చిలోపు పూర్తిచేసి లక్ష్యాన్ని సాధించాలని సిబ్బందికి సూచించారు.రుణాల రికవరీ విషయంలో సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో విధుల్లో అలసత్వం వహించిన 36 మంది వివోఏలకు నోటీసులు అందజేశామని, పనిచేయని సీసీలపై తగిన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి సూచించారు. మహిళ సంఘ సభ్యులు రుణాలు సకాలంలో చెల్లిస్తే భవిష్యత్తులో మరిన్ని రుణాలు అందిస్తామని ఆయన సూచించారు. ఉల్లాస్ పథకంలో భాగంగా జిల్లాలో చదువురాని 42 వేల మంది మహిళలను గుర్తించామని, 23,000 మంది మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దామని తెలిపారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో 22 లక్షల పని దినాలు ఉండగా 14 లక్షల పది దినాలు పూర్తి చేశామని, ప్రతిరోజు జిల్లాలో 22 వేల మంది ఉపాధి పనిలో పాల్గొంటున్నారని తెలిపారు. రుణాల రికవరీలో జాప్యం లేకుండా ప్రణాళికలు తయారు చేసుకుని బకాయిలను వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి రీజినల్ మేనేజర్ కిరణ్ కుమార్,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఏపీవో సాయిలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంత,సీసీలు దత్తు, రమేష్, నారాయణ,రవి,నజీర్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆత్మహత్య

**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26:**

అప్పుల బాధను భరించలేక ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చోటుచేసుకుంది.బిచ్కుంద గ్రామానికి చెందిన గోనె పీరయ్య (41), వృత్తి: ప్రభుత్వ ఉపాధ్యాయుడు, (26-02-2026) పెద్దశెక్కర్గ గ్రామ చెరువులో దూకి ఈత రాక నీరు మింగి మృతి చెందినట్లు సమాచారం.మృతుడి భార్య సుప్రియ గోనె తెలిపిన వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా అప్పుల బాధతో కుటుంబం చిన్న శిక్కర్గ గ్రామంలోని తన తల్లిగారింట్లో నివసిస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరి 25, 2026న తాను సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన భర్త తిరిగి రాకపోవడంతో మద్నూర్ పోలీస్ స్టేషన్లో గల్లంతైనట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఫిర్యాదు మేరకు మద్నూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈరోజు పెద్ద శిక్కర్గ గ్రామస్థుల సమాచారం మేరకు చెరువులో మృతదేహం లభ్యమైందని, అది తన భర్త పీరయ్యదేనని సుప్రియ గుర్తించినట్లు సమాచారం.ఈ ఘటనపై మద్నూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.



# హరిహరపుత్ర అయ్యప్ప స్వామి 8 వ వార్షిక మహోత్సవం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26**

బీబీపేట మండల కేంద్రంలో గురువారం రోజున శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 8వ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఉదయం గణపతి హోమం తదుపరి అష్టాభిషేకం, కలిసాభిషేకం, మరియు ప్రత్యేక పూజలు మనోజ్ పాండే చేతుల మీదుగా జరిపించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలాదారుల దంపతుల సమేతంగ పాల్గొన్నారు. తదుపరి తీర్థప్రసాదాలు పంచామృతం మరియు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, ఇట్టి కార్యక్రమంలో మనోజ్ పాండే పంతులుగారు, గురు స్వామి చంద్రశేఖర్, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు చందుపట్ల విట్టల్, కార్యదర్శి బా శెట్టి నాగేశ్వర్, అరికెలా నందకుమార్, లింగాల రాజా గౌడ్, వడ్ల వెంకటేశం, తోడుపునూరు సాయి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం పౌష్టికాహారం

## - మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమావేశం
## - ఎంఆర్ఓ, ఎంఈఓల ఆధ్వర్యంలో



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 26 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ని రైతు వేదికలో మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. మండల ఎం ఆర్ వో, ఎంఈఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మధ్యాహ్న భోజనం సోమవారం నుండి శనివారం వరకు నిర్దేశించిన మెనూ ప్రకారం శుచీ శుభ్రతతో కూడిన పౌష్టికాహారాన్ని తయారు చేయాలని సూచించారు. వారానికి నాణ్యమైన మూడు గుడ్లు సూచించిన ఆహార పదార్థాలతో ఆహారం వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 45 మంది ప్రధానోపాధ్యాయులు, 45 మంది ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవతలకు బోనాలు

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో భాగంగా గురువారం గ్రామదేవతలైన పోచమ్మ,ఎల్లమ్మ తల్లికి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుంచి అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ల ,డీజే సప్పుల మధ్య గ్రామస్థులు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో ఘనంగా ఆధార్ నమోదు శిబిరం

### -గ్రామ సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు
### - అధిక సంఖ్యలో హాజరైన గ్రామస్తులు

కామారెడ్డి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):
కామారెడ్డి మండలం కోటాలపల్లి గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ఆధార్ తప్పనిసరి కావడంతో, గ్రామ ప్రజలు తమ ఆధార్ నమోదు, సవరణలు, మొబైల్ నంబర్ లింకింగ్, బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవలను పొందేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఆధార్ వివరాలను సరిచేసుకుని ప్రభుత్వ పథకాల లబ్ధిని పూర్తిగా పొందాలని సూచించారు. గ్రామంలోనే ఈ సదుపాయం కల్పించడం వల్ల ప్రజలు పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.



ఈ శిబిరం నిర్వహణలో గ్రామ పంచాయతీ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు మరియు యువత సమర్థవంతంగా పనిచేశారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం కార్యక్రమ విజయానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామ అభివృద్ధి దిశగా కోటాలపల్లి గ్రామం ముందంజలో ఉందని పలువురు అభినందించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని స్థానికులు పేర్కొన్నారు.

# రాజారెడ్డి గార్డెన్లో ఘనంగా వివాహ వేడుక

### నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, ప్రతి నిధి ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి గార్డెన్‌లో రామారెడ్డి మండలానికి చెందిన పోసాని పేట నివాసి నారెడ్డి రాజారెడ్డి గారి పెద్ద కుమారుడు సందీప్ రెడ్డి -- రాధారెడ్డి వివాహ వేడుక ఘనంగా జరిగింది. బంధుమిత్రులు, ఆత్మీయులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు ఏనుగు మంజుల హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. అలాగే ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు ఆశీస్సులు అందించారు. వివాహ వేడుక సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు అతిథులను సాదరంగా ఆహ్వానించి ఆతిథ్యమందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కుటుంబానికి అభినందనలు తెలియజేశారు.



సందీప్ రెడ్డి -- రాధారెడ్డి దంపతులకు హాజరైన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు.

# కుమెర గ్రామంలో దళిత దంపతులపై దాడి

### : నిందితులకు కఠిన చర్యలు తీసుకోవాలని రజక సంఘం డిమాండ్

కామారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 26: (ప్రజా జ్యోతి)

నాగర్‌కర్నూల్ జిల్లా జాతర సందర్భంగా దేవుని దర్శనం కోసం 100 రూపాయల ఫీజు చెల్లించి రశీదు కోరిన చాకలి కులానికి చెందిన దంపతులపై జరిగిన దాడి ఘటన తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ ఘటనలో బాధితులు తీవ్రంగా గాయపడగా, అనంతరం జరిగిన పరిణామాలతో మరణానికి దారితీసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై స్పందించిన లింగంపేట మండల రజక సంఘం అధ్యక్షులు ఆశన్న మాట్లాడుతూ, నిందితులైన శ్రీనివాస్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి తదితరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన సమయంలో అక్కడే ఉన్న సర్పంచ్ తుకారాం రెడ్డిని పదవి నుంచి తొలగించాలని కూడా కోరారు. అదేవిధంగా శ్రీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కన్నీరెడ్డి, సతీష్ రెడ్డి, మాధవ్ రెడ్డి లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రజక ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి తక్షణమే తగిన పరిహారం అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల రజక సంఘం నాయకులు సంగ్యపు సాయిలు, రమేష్, సాయిబాబా, ప్రభు లింగం, కిష్టయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బస్వాపూర్ వాసి మృతి

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 26 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు మండలం రామేశ్వర్ పల్లి గ్రామ శివారులో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ఘటనలో బస్వాపూర్ గ్రామానికి చెందిన తెగుల చంద్రం పనిమీద ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరో వాహనం బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రున్ని గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తెగల చందం మృతి చెందినట్లు తెలిపారు. ఘటనపై పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం



**డోంగ్లి ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోని మోఘ గ్రామంలో గ్రామ సర్పంచ్ హాలే బస్వంత్ పటేల్ అధ్యక్షతన గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో గల పలు సమస్యల గురించి చర్చించారు, ప్రజల అవసరాలను బట్టి అభివృద్ధి పనులు చేపట్టడానికి పాలకవర్గం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో వీధి లైట్ల ఏర్పాటు మురికి కాల్వల శుభ్రత త్రాగినీటి సమస్య లేకుండా నివారణ చర్యలు ముఖ్యంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.........

## వాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

### -ఎస్ఐ పి. రాజశేఖర్

**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి వద్ద స్కూటీ పై వెళ్తున్న బి. నరసింహులు (38) కామారెడ్డి నివాసి కామారెడ్డికి వెళుతుండగా మార్గమధ్యలో వాగుపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రమాదం జరిగిందని స్థానిక ఎస్ఐ పి. రాజశేఖర్ తెలిపారు. క్షతగాత్రుడి కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి వైద్య నిమిత్తం తరలించడం జరిగింది.



# అమాయకుల పై కేసులు పెట్టకండి

## శాంతి కమిటీ సమావేశం

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి




గత రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో జవహర్ నగర్ కాలనీలో జరిగిన ఘటనలో అమాయకులపై కేసులు పెట్టి ఇరికియ్యద్దని, నిజంగా ఎవరైతే తప్పులు చేశారో వారిపై చట్టపరంగా కేసులు చేయండి కానీ అమాయకులపై కేసులు పెట్టకండి అంటూ శాంతి కమిటీ వారు రుద్రూర్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సాయన్న కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అంతకంటే ముందు రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు పార్టీలకతీతంగా, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు శాంతి కమిటీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో కుల మతాల పరంగా వ్యత్యాసం లేకుండా అందరూ కలిసి ఉండేలా చూసుకుందామని అన్నారు. గ్రామస్తులంతా కుల మతాలకు అతీతంగా వర్గ విభేదాలకు అతీతంగా కలిసి మెలిసి ఐక్యమత్యంతో ముందుకు నడుద్దామని గ్రామ అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు. గత రెండు రోజుల క్రితం జరిగిన ఘటన బాధాకరమని అందులో ఎవరైతే నిజంగా తప్పు చేసారో వారిపై చట్టపరంగా కేసులు చేస్తే పర్వాలేదు కానీ సుమారు 50 మంది మీద కేసులు చేశారు అని తెలిసిందని ఇలా కేసులు అమాయకులపై చేయకుండా చూడాలని ఈ విషయం వినతిపత్రం ద్వారా పోలీసులకు ఇవ్వాలని తీర్మానం చేసి ఎస్ఐకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చట్టపరంగా తప్పు చేసిన వారిపై శిక్షించండి కానీ అమాయకులను లేనిపోని పేర్లు పెట్టి కేసులు చేయవద్దని, శాంతి కమిటీ అదే విధంగా గ్రామ పెద్దలు పోలీసులకు కోరడం జరిగింది. గ్రామస్తులంతా కుల మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉంటున్నారని మా గ్రామంలో అమాయకుల పై అక్రమ కేసులు చేయకుండా సహకరించాలని కోరాటం జరిగింది.

# బోర్ మోటర్ మంజూరు పనులను ప్రారంభించిన సర్పంచ్

## రజక వీధిలో కల్వర్ట్ పనులు

**ఇందల్ వాయి : ( ప్రజా జ్యోతి న్యూస్ )ఫిబ్రవరి 26**

ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో పెద్ద హనుమాన్ వద్ద గురువారం ఉదయం నూతనంగా బోర్ మోటర్ పనులను గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం ప్రారంభించారు. రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కృషితో మంజూరైన బోరు మోటర్ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని రజకా సంఘం వీధి కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఇట్టి కల్వర్టు పనులను చూసి రజక సంఘ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్. పంచాయతీ సెక్రెటరీ భరత్. వాళ్లు సభ్యులు కన్నయ్య. ఈశ్వర్. గంగ



ప్రసాద్. నరసయ్య. నవీన్ గౌడ్. గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

# వరి సాగులో ఆధునిక పద్ధతులు - రైతులకు డీఎస్ఆర్‌పై శిక్షణ



**మెండోర: ఫిబ్రవరి /26 (ప్రజా జ్యోతి):**

మెండోర రైతు వేదికలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు డీఎస్ఆర్ (డైరెక్ట్ సీడెడ్ రైస్) విధానంపై సమగ్రంగా శిక్షణ అందించారు.

శిక్షణలో భాగంగా ట్రైనర్ కావేరి మాట్లాడుతూ సంప్రదాయ నాట్ల విధానానికి బదులుగా డీఎస్ఆర్ పద్ధతిలో నేరుగా వరి విత్తనాలు విత్తడం ద్వారా రైతులకు కార్మిక వ్యయం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఈ విధానం ద్వారా ఎకరాకు సుమారు రూ.8,000 నుంచి రూ.10,000 వరకు ఖర్చు ఆదా కావడంతో పాటు పంట దిగుబడి కూడా మెరుగుపడుతుందని వివరించారు.

అలాగే ఎరువుల సమతుల వినియోగం, కలుపు నివారణ మందుల సరైన ఉపయోగం, కాంప్లెక్స్ ఎరువులలో నత్రజని, భాస్వరం శాతం, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే సాగు పద్ధతులపై రైతులకు ప్రాయోగిక సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ట్రైనర్ కావేరి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వంశీకృష్ణ, జేసీఫ్ రవి పాల్గొని రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. మెండోర పరిసర గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో రైతులు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.

## నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో చంద్రాయన్ పల్లి లో కోవత్తుల ర్యాలీ.





**ఇందల్వాయి:ఫిబ్రవరి/26 (ప్రజా జ్యోతి)**

కుల అహంకారుల చర్య లకు బలి అయిన బేబీ మౌనిక ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల నిరసనపనిచేస్తే మైల పడని దేవుడి గుడి మేము పూజలు చేస్తే మైల పడుతుందా? నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లిఖార్జున స్వామి జాతరలో అగ్ర కుల దాడి లో మరణించిన బేబీ మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలని ఈ దుర్ఘటనకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని , బాధితులకు న్యాయం జరగాలని. మరణించిన బేబీ మౌనిక ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరటి రఘు రజాకామండల అధ్యక్షుడు గంగాధర్ వీడీసీ చైర్మన్ నరసయ్య ఆశన్న మురళి యువతి యువకులు పాల్గొన్నారు

## 2.00 లక్షల ఎల్ ఓసి అందజేత.



**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన బొడ్డు సుజాత న్యూరో సంబధిత వ్యాధితో బాధ పడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరగా ఆమె చికిత్స కోసం 2.00 లక్షల రూపాయల మంజూరు చేయించి హైదరాబాద్ లోని నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు.

## అక్రమ ఇసుక రవాణా భగ్నం

### ట్రాక్టర్ సీజ్... ముగ్గురిపై కేసు నమోదు

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 26 (ప్రజా జ్యోతి) అక్రమ ఇసుక రవాణాపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో మోపాల్ మండలం కస్బాగ్ తండా వైపు నుంచి నర్సింగపల్లి రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు.టీజీ 16 జీటీఆర్ 9314 నంబర్ గల ట్రాక్టర్ (ట్రాలీతో)లో ఇసుక లోడ్ చేసి తరలిస్తున్నట్లు గుర్తించారు. పరిశీలించగా ముఢక్పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కందూరి జగదీష్, డ్రైవర్ కందూరి రోహిత్, మరో వ్యక్తి కందూరి గంగాధర్ ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు తేలింది.దీంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి, సంబంధితులపై కేసు నమోదు చేసినట్లు మోపాల్ ఎస్సై జెడ్ సుస్మిత తెలిపారు. అక్రమ రవాణాపై ఇకముందు కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని హెచ్చరించారు.

# వడ్డెర కాలనీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మోర్తాడ్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)
మోర్తాడ్ మండలం వడ్యాట్ గ్రామంలోని ఒడ్డెర కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డు పనులను కమ్మర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలెపు నర్సయ్య వడ్యాట్ గ్రామ సర్పంచ్ ఎర్రం శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో ప్రతి పల్లె ప్రతి గ్రామం అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ నిధుల మంజూరికి కృషి చేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,గ్రామ ఉప సర్పంచ్ అల్లూరి మహిపాల్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎడపల్లి శేఖర్ఎస్ ఎంపీటీసీ నర్సాగౌడ్ కాంగ్రెస్ నాయకులు పెండ్యం శ్రీనివాస్ నవీన్ రవి సుంకం ప్రకాష్ తాళ్ళరాకేష్ వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పీజీ, ఇంటిగ్రేటెడ్ తొలి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

**మొదటి రోజే 1812 మంది హాజరు... ఒకరు మాల్ ప్రాక్టీస్**

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 26 (ప్రజా జ్యోతి)
తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ (ఎం.ఏ., ఎం.ఎస్సి., ఎం.కామ్, ఎం.బి.ఏ., ఎం.సి.ఏ.) మరియు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ రెగ్యులర్ కోర్సుల తొలి సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి/మార్చి--2026కు సంబంధించినవి గురువారం నుంచిప్రారంభమయ్యాయి.
జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు ఇవి: గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (ఊా) నిజామాబాద్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బోధన్, గవర్నమెంట్ ఆర్ట్స్ ఒ సైన్స్ కాలేజ్ (ఊా) కామారెడ్డి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూర్, ఎస్.ఆర్.ఎన్.కె గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ (ఊా) బాన్సువాడ, యూనివర్సిటీ కాలేజ్ మెయిన్ క్యాంపస్ డిచ్‌పల్లి, యూనివర్సిటీ కాలేజ్ సౌత్ క్యాంపస్ భిక్కనూర్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ డిచ్‌పల్లి.
ఈరోజు మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 1906 మంది విద్యార్థులు నమోదు కాగా, 1812 మంది హాజరయ్యారు. 93 మంది గైర్హాజరయ్యారు. గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్‌లో ఒక విద్యార్థిని మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినట్లు గుర్తించామని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.
పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, కట్టుదిట్టమైన పర్యవేక్షణ మధ్య కొనసాగుతున్నాయని విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

# పీజీ, ఇంటిగ్రేటెడ్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి



**యూనివర్సిటీ కళాశాల కేంద్రం తనిఖీ చేసిన వీసీ**

నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 26 (ప్రజా జ్యోతి) తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ మరియు ఇంటిగ్రేటెడ్ (5 సంవత్సరాల) కోర్సుల మొదటి సెమిస్టరు పరీక్షలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. యూనివర్సిటీ కళాశాల పరీక్షా కేంద్రాన్ని ఉపకులపతి ఆచార్య టి. యాదగిరి రావు స్వయంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య సంపత్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. రాంబాబు పాల్గొన్నారు. పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లు, హాజరు, పర్యవేక్షణ విధానాలను పరిశీలించిన వీసీ అధికారులకు తగిన సూచనలు చేశారు. పరీక్షలు పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# డా. కె.వి. రమణాచారికి తెలంగాణ యూనివర్సిటీలో కీలక బాధ్యతలు




నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 26 (ప్రజా జ్యోతి) తెలంగాణ యూనివర్సిటీలో రెడ్రెసల్ ఆఫ్ గ్రీవన్సెస్ (సీఎం ప్రజావాణి) నోడల్ ఆఫీసర్‌గా డాక్టర్ కె.వి. రమణాచారిని నియమిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ ఎం. యాదగిరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరి రావు ఆదేశాల మేరకు జరిగింది.ప్రస్తుతం డా. కె.వి. రమణాచారి వర్సిటీలో కాంపిటీటివ్ సెల్ డైరెక్టర్‌గా, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్( పి ఆర్ ఓ)గా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యార్థులు, అధ్యాపకులకు సేవలందిస్తున్నారు.
తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలు అప్పగించిన వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు డా. రమణాచారి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజావాణి ద్వారా విద్యార్థులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటి విడుదల

**మెండోరా: ఫిబ్రవరి /26 (ప్రజా జ్యోతి)**

ధర్మపురి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ (డ్యామ్ సైట్ పోచంపాడ్) నుండి నీటి విడుదల చేపడుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గురువారం 26 తేదీ నుండి 10-03-2026 వరకు ప్రాజెక్ట్ ఎస్కేప్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేసినట్లు వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు 500 క్యూసెక్కులతో నీటి విడుదల ప్రారంభించి, మధ్యాహ్నం 2 గంటలకు 2000 క్యూసెక్కులకు పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.
నీటి విడుదల కారణంగా ప్రాజెక్ట్ దిగువన ప్రవహించే నది లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున నది తీర ప్రాంతాల ప్రజలు, మత్స్యకారులు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఈ మేరకు ఇరిగేషన్ సర్కిల్ పోచంపాడ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. జగదీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనవసరంగా నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.



# ఉన్నత లక్ష్యం తో చదవాలి

**మోర్తాడ్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)**

ప్రతి విద్యార్థి జీవితంలో స్థిర పడటానికి ప్రారంభం నుంచి ఉన్నత లక్ష్యంతో చదవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య అన్నారు. మోర్తాడ్ మండలంలోని శేట్ పల్లీ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఎగ్జామ్ పాడ్స్ పెన్నుల పంపిణి చేసారు. కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గురిజాల నర్సారెడ్డి వార్డ్ సభ్యులు పాలేపు సాయన్న బడే నరేందర్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



